Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

బుధవారం 12/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## నిషేధిత భూములపై అపోహలు వద్దు

● మంత్రి పొంగులేటి



**టీ మీడియా , ఆగస్టు 11 ,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో ప్రొహిబిటరీ ఆర్డర్ బుక్, 22ఎ (విభాగాలు) కింద నమోదైన భూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. చాలా కాలంగా నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు, భూ వివాదాల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన వెల్లడించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన పేదలు మరియు నిజమైన భూ యజమానులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని స్పష్టం చేశారు.

# కోల్డ్ స్టోరేజీలపై నిఘా ఏదీ?






● మార్కెట్ ఫీజు వసూళ్లలో భారీ గోల్‌మాల్?
● స్పెషల్ టీమ్‌ల రంగప్రవేశం
● భారీ అక్రమాలు గుర్తించినట్లు సమాచారం

**టీ మీడియా, ఆగస్టు 11 , ఖమ్మం బ్యూరో :** జిల్లాలోని మూడు మార్కెట్ల పరిధిలో కోల్డ్ స్టోరేజీల మార్కెట్ ఫీజు వసూళ్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. కొన్ని సంవత్సరాలుగా మార్కెట్ ఫీజు వసూళ్లు దాదాపు 'జీరో'గా నమోదవుతున్నట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలోనే ఈ వ్యవహారానికి తెరలేచి, ఇప్పటి వరకు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వైరా, మద్దులపల్లి ,మధిర మార్కెట్ల పరిధిలో ఏటా సుమారు రూ.10 కోట్ల వరకు మార్కెట్ ఫీజు ప్రభుత్వ ఖజానాకు చేరకుండా పక్కదారి పట్టినట్లు ప్రాథమిక సమాచారం. అయితే ఈ మొత్తానికి సంబంధించి అధికారికంగా ధ్రువీకరించిన వివరాలు వెలువడాల్సి ఉంది.ఈ వ్యవహారాన్ని జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర స్థాయి సమీక్షలో గుర్తించినట్లు సమాచారం. దీంతో మార్కెట్ ఫీజు వసూళ్లు, రికార్డులు, లావాదేవీలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.ఇప్పటికే రంగంలోకి దిగిన స్పెషల్



టీమ్‌లు మార్కెట్ల పరిధిలోని రికార్డులు, వ్యాపార లావాదేవీలు, ఫీజు వసూళ్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ తనిఖీల్లో భారీ స్థాయిలో అక్రమాలు వెలుగులోకి వచ్చినట్లు సంబంధిత వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**రికార్డుల్లో 'జీరో'..**

మార్కెట్ పరిధిలో పెద్ద మొత్తంలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు, అమ్మకాలు జరుగుతున్నప్పటికీ మార్కెట్ ఫీజు వసూళ్లు మాత్రం ఏళ్ల తరబడి తక్కువగా లేదా 'జీరో'గా ఎలా నమోదయ్యాయన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

ఈ వ్యవహారంలో అధికారులు, మార్కెట్ కమిటీ సిబ్బంది పాత్ర ఏమైనా ఉందా? వ్యాపారుల నుంచి వసూలు కావాల్సిన ఫీజు ఎందుకు ప్రభుత్వ ఖాతాలో జమ కాలేదు? రికార్డుల్లో వసూళ్లు తక్కువగా చూపించారా? అనే అంశాలపై స్పెషల్ టీమ్‌ల దర్యాప్తుతో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.పూర్తిస్థాయి విచారణ అనంతరం అసలు నష్టం ఎంత? ఎవరెవరి పాత్ర ఉంది? అనే అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నట్లు సమాచారం.

.ఖమ్మం జిల్లాలో వ్యవసాయ (మిగతా 2లో)

## మెట్రో రైలుపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



● రద్దీకి అనుగుణంగా కొత్త కోచ్‌లు కొనుగోలు
● అధికారులకు ఆదేశాలు

**టీ మీడియా , ఆగస్టు 11 , హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్ మెట్రోరైలు రెండో దశలో భాగంగా పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో రైల్‌పై ఉన్నతాధికారులతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మెట్రో రైల్?పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు.మెట్రో రైల్?కు అదనపు బోగీలు : ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు ఏడున్నర కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం (మిగతా 2లో)

## ఝార్ఖండ్ నిరసనలపై రాహుల్ సమాధానం చెప్పాలి

### పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీల నినాదాలు



**టీ మీడియా , ఆగస్టు 11 , ఢిల్లీ బ్యూరో :** దిల్లీ నిరసనలను, ఝార్ఖండ్ ఆందోళనకు సంబంధించి పార్లమెంట్‌లో హై ఓల్టేజీ వాతావరణం నెలకొంది. దిల్లీ నిరసలనకు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు వచ్చి సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పట్టుపట్టగా, మరోవైపు, ఝార్ఖండ్? జరుగుతున్న ఆందోళనలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ జవాబు ఇవ్వాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ విషయంపై చర్చ జరిపేందుకు ఆయన బయపడుతున్నారని, అందుకే సభ కార్యకలాపాలకు పదే పదే అంతరాయం కలిగిస్తున్నారని ఆరోపించింది. ఈ మేరకు ఎన్?డీఏ ఎంపీలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు. రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రకార్డులు ప్రదర్శించారు.

ఝార్ఖండ్‌లో విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్‌కు రాహుల్ గాంధీ మౌనం వహిస్తున్నారని, ఈ విషయంపై పార్లమెంట్‌కు (మిగతా 2లో)

## ఫ్లైట్ పైలట్‌కు డ్రగ్స్ టెస్ట్‌లో పాజిటివ్

● 300 అడుగుల కిందకు పడ్డ ఘటనపై దర్యాప్తు

**టీ మీడియా , ఆగస్టు 11 , ఢిల్లీ బ్యూరో :** పుకెట్- దిల్లీ వెళ్తున్న ఎయిరిండియా విమానంలో చోటుచేసుకున్న తీవ్ర కుదుపుల ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్న వేళ, కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఆగస్టు 4న గాల్లో అకస్మాత్తుగా సుమారు 300 అడుగుల కిందకు పడిపోయిన ఎఐ×2379 విమానానికి పైలట్‌గా వ్యవహరించిన వ్యక్తికి నిర్వహించిన డ్రగ్స్ నిర్ధరణ పరీక్షలో మారిజువానా (గంజాయి) వినియోగం ఉన్నట్లు తేలిందని అధికార వర్గాలు మంగళవారం వెల్లడించాయి. అయితే ఆ పరీక్ష ఫలితం మాత్రమే విమానం (మిగతా 2లో)

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి



● మరో ముగ్గురి పరిస్థితి విషమం

**టీ మీడియా , ఆగస్టు 11 , సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందారు. జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద ఆటోను ట్యాంకర్ ఢీకొట్టడంతో ఐదుగురు మృతి చెందారు. మరో ఆరుగురికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడినవారిలో మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మృతులు కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ మహిళా కూలీలుగా గుర్తించారు. ప్రమాద సమయంలో ఆటోలో డ్రైవర్ సహా మొత్తం 12 మంది ఉన్నారు. ప్రమాద సమయంలో ఆటో డ్రైవర్‌తో పాటు 11 మంది మహిళా కూలీలు ఉన్నారు. ప్రతిరోజు కూలి పని కోసం జహీరాబాద్ పరిసర ప్రాంతాలకు వస్తుంటారని స్థానికులు తెలిపారు. జహీరాబాద్‌లో కూలీ పనులకు వచ్చి తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

**పత్తి కలుపుతీతకు వచ్చిన మహిళలు**

మృతులు రేఖ, శ్రీదేవి, కవిత, రేష్మా, ఆటో డ్రైవర్ దేవదాస్‌గా గుర్తించారు. నిర్మల, నిఖిత, తుల్జమ్మ, చంద్రకళ, రాధిక, శిల్ప, శోభ గాయపడ్డారు. బాధితులు కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన మహిళా కూలీలుగా గుర్తించారు. కూలీ పని కోసం(మిగతా 2లో)

## జలాశయాలకు తగ్గిన వరద ప్రవాహాలు



● ఎగువ రాష్ట్రాల్లో కురిసే వానలపైనే ఆశలు

**టీ మీడియా , ఆగస్టు 11 , హైదరాబాద్ బ్యూరో :** ఎగువన ఉన్న ఆలమట్టి, నారాయణపుర్ రిజర్వాయర్లు పూర్తి స్థాయి నీటి నిల్వలతో కళకళలాడుతున్నా, వచ్చే నీటిలో సగం కూడా దిగువకు వదలట్లేదు. ఈ నెలలో ఎగువన మహారాష్ట్ర, కర్ణాటకలలో కురిసే వర్షాలపైనే తెలంగాణలోని ఆయకట్టు భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఆలమట్టిలోకి సోమవారం మధ్యాహ్నం 90 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉండగా, ఇందులో సగం కూడా నారాయణపూర్ ప్రాజెక్టుకు వదలలేదు.

**35 వేల క్యూసెక్కులతో జల విద్యుదుత్పత్తి**

నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి 35 వేల క్యూసెక్కులు మాత్రమే దిగువకు వదులుతున్నారు. ఆలమట్టిలో 129.72 టీఎంసీలకు గానూ 124.9, నారాయణపూర్‌లో 37.64 టీఎంసీలకు గానూ 37.57 టీఎంసీల నీరు ఉంది.(మిగతా 2లో)



# కోల్డ్ స్టోరేజీలపై నిఘా ఏదీ?

(మొదటి పేజీ తరువాయి)
ఉత్పత్తుల నిల్వకు కీలకంగా ఉన్న కోల్డ్ స్టోరేజీల నిర్వహణపై ఇప్పుడు అధికారుల దృష్టి పడాల్సిన సమయం ఆసన్నమైంది. జిల్లాలోని కోల్డ్ స్టోరేజీలకు సంబంధించిన లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, మార్కెట్ ఫీజులు, నిల్వల వివరాలు, ఫైర్ సేఫ్టీ, ఇన్సూరెన్స్ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలిస్తే అసలు పరిస్థితి వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**రికార్డుల్లో ఎంత? గోదాముల్లో ఎంత?**

కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేసిన ప్రతి వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించిన వివరాలు రికార్డుల్లో ఉండాల్సిందే. రైతు పేరు, ఉత్పత్తి, పరిమాణం, నిల్వ తేదీ, విడుదల తేదీ వంటి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి.కానీ రికార్డుల్లో చూపుతున్న స్టాక్‌కు, గోదాములో వాస్తవంగా ఉన్న స్టాక్‌కు పూర్తి సరిపోలిక ఉందా? అన్నది ఆకస్మిక తనిఖీల ద్వారానే తేలుతుంది.

**రికార్డులు పూర్తిగా నిర్వహిస్తున్నారా?**

కోల్డ్ స్టోరేజీల్లోకి ఎంత మొత్తంలో వ్యవసాయ ఉత్పత్తులు వచ్చాయి? ఎవరి నుంచి వచ్చాయి? ఎప్పుడు నిల్వ చేశారు? ఎప్పుడు బయటకు పంపించారు? ప్రస్తుతం ఎంత స్టాక్ ఉంది? అనే వివరాలు రికార్డుల్లో స్పష్టంగా ఉండాల్సిన అవసరం ఉంది.అయితే కొన్ని కోల్డ్ స్టోరేజీల్లో స్టాక్ రిజిస్టర్లు, రైతుల వివరాలు, నిల్వకు సంబంధించిన పత్రాలు, బిల్లులు, విడుదల రికార్డులు తదితరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందనే చర్చ జరుగుతోంది. జిల్లాలో అధికారిక జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సమాచారం ప్రకారం మొత్తం 48 కోల్డ్ స్టోరేజీలు, 2,17,360 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉంది .

**కోల్డ్ స్టోరేజీలు :**

ఖమ్మం15,మధిర13,నేలకొండపల్లి2,వైరా9,మద్దులపల్లి9

**మార్కెట్ ఫీజు చెల్లింపులపై ఆరా**

వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు--అమ్మకాలపై వర్తించే మార్కెట్ ఫీజుల విషయంలో కూడా స్పష్టత అవసరం. తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నిబంధనల్లో మార్కెట్ కమిటీ బకాయిలు, ఫీజులు, ఇతర చెల్లింపుల వివరాలకు ప్రాధాన్యత ఉంది. లైసెన్స్ పునరుద్ధరణ సమయంలో నో-డ్యూస్ సర్టిఫికెట్ అవసరమని అధికారిక నిబంధనలు పేర్కొంటున్నాయి. అందువల్ల ఖమ్మం జిల్లాలోని కోల్డ్ స్టోరేజీలకు సంబంధించి ఎంత మార్కెట్ ఫీజు వసూలైంది? ఎంత చెల్లించారు? ఎక్కడైనా బకాయిలు ఉన్నాయా? అనే అంశాలపై మార్కెట్ కమిటీలు ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

**నిల్వ సామర్థ్యం వర్సెస్ వాస్తవ స్టాక్**

కోల్డ్ స్టోరేజీకి అనుమతించిన సామర్థ్యం ఎంత? వాస్తవంగా ఎంత స్టాక్ నిల్వ చేస్తున్నారు? అనుమతించిన సామర్థ్యానికి మించి నిల్వ చేస్తున్నారా? అనే అంశాలను కూడా తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది.అదేవిధంగా ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, ఆక్యుపెన్సీ/కంప్లీషన్ సర్టిఫికెట్లు, లైసెన్స్ చెల్లుబాటు వంటి అంశాలను కూడా అధికారులు పరిశీలించాల్సి ఉంది. వేర్‌హౌస్/కోల్డ్ స్టోరేజీ లైసెన్స్ దరఖాస్తులో ఇటువంటి పత్రాలు సమర్పించాల్సిన నిబంధనలు ఉన్నాయి.

**రైతుల ప్రయోజనాలే ముఖ్యం**

కోల్డ్ స్టోరేజీలు రైతులకు ఉపయోగపడే కీలక మౌలిక సదుపాయాలు. అయితే రికార్డుల నిర్వహణలో లోపాలు, ఫీజుల చెల్లింపులో స్పష్టత లేకపోవడం లేదా నిబంధనల ఉల్లంఘనలు ఉంటే వాటి ప్రభావం చివరకు రైతులపైనే పడే అవకాశం ఉంది. మార్కెట్ ఫీజుల చెల్లింపులపై స్పష్టత ఏది? కోల్డ్ స్టోరేజీల కార్యకలాపాలకు సంబంధించి మార్కెట్ కమిటీల పరిధిలో వర్తించే ఫీజులు, లైసెన్స్ నిబంధనలను పాటిస్తున్నారా? అనే అంశంపై కూడా అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.ఎంత ఫీజు చెల్లించాలి?ఎంత వసూలైంది?ఎంత చెల్లించారు?ఎక్కడైనా బకాయిలు ఉన్నాయా?ఈ వివరాలను ప్రతి కోల్డ్ స్టోరేజీ వారీగా ప్రజలకు వెల్లడిస్తే అనుమానాలకు తెరపడే అవకాశం ఉంది.

# ఝార్ఖండ్ నిరసనలపై రాహుల్ సమాధానం చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)
వచ్చి సమాధానం చెప్పాలని బీజేపీ ఎంపీ మనోజ్? తివారి పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు వస్తారని, ఢిల్లీ నిరసనల గురించి మాట్లాడతారని అన్నారు. అయితే, ఝార్ఖండ్?లో విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యంపై రాహుల్? సమాధానం చెప్పాలని, ఈ విషయంపై పారిపోవద్దని చెప్పారు.

లోక్‌సభలో కొనసాగుతున్న వాయిదాల పర్వం కాగా, లోక్‌సభలో వాయిదాల పర్వం కొనసాగుతూనే ఉంది. మంగళవారం ఉదయం సభ సమావేశం కాగానే విపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించడంతో లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదాపడింది. స్పీకర్ ఓం బిర్లా పదే పదే విజ్ఞప్తి చేసినప్పటికీ విపక్ష సభ్యులు నిరసన తెలుపుతూనే ఉన్నారు. జులై 20న ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్ అంశంపై హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేస్తారని చెప్పినప్పటికీ విపక్ష సభ్యులు శాంతించ లేదు. అయోధ్య విరాళాల అంశంపైనా చర్చించాలని పట్టుబట్టారు. సభ సజావుగా జరిగితేనే కీలక బిల్లులపై సమగ్ర చర్చ జరుగుతుందని స్పీకర్ కోరినప్పటికీ, పరిస్థితిలో మార్పులేకపోవడంతో మధ్యాహ్నానికి వాయిదావేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి

(మొదటి పేజీ తరువాయి)
కర్ణాటక నుంచి తెలంగాణకు వచ్చారు. మునిపల్లి మండలంలోని బూదేరలో పత్తి కలుపుతీతకు మహిళా కూలీలు వచ్చారు. రోజులాగే వచ్చి పనిముగించుకుని తిరిగివెళ్తుండగా రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

**మరో ఘటనలో ఇద్దరు మృతి**

మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కోహీర్ మండలం వెంకటాపూర్ కూడలి సమీపంలో 65వ నంబరు జాతీయ రహదారిపై ఓ కారు రోడ్డు డివైడర్ పైనుంచి అవతల వైపు ఎగిరి పడింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. నాలుగు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఫ్లైట్ పైలట్‌కు డ్రగ్స్ టెస్ట్‌లో పాజిటివ్




(మొదటి పేజీ తరువాయి)
ఎత్తు తగ్గడానికి కారణమని ఇప్పుడే నిర్ధరించలేమని అధికారులు స్పష్టం చేశారు.ఆగస్టు 4న ఫుకెట్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ ఇండియా ాా×2379 విమానం గాల్లో ప్రయాణిస్తున్న సమయంలో ఒక్కసారిగా సుమారు 300 అడుగుల కిందకు పడిపోయింది. అనంతరం విమానం తిరిగి స్థిరపడింది. ఎలాంటి ప్రమాదం లేకుండా ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయింది. విమానంలో 137 మంది ప్రయాణికులు, ముగ్గురు శిశువులు సహా మొత్తం 137 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు, ఆరుగురు క్యాబిన్ సిబ్బంది ఉన్నారు.ఆ ఘటనలో తొలుత 17 మంది గాయపడినట్లు సమాచారం వెలువడింది. తాజాగా ఏఏఐబీ వెల్లడించిన వివరాల ప్రకారం, 20 మంది ప్రయాణికులు, నలుగురు క్యాబిన్ సిబ్బంది గాయపడ్డారు. విమానం ఒక్కసారిగా ఎత్తు తగ్గడంతో ప్రయాణికులు, సిబ్బంది ఒక్కసారిగా కుదుపునకు గురయ్యారు. ఘటనను తీవ్ర విమానయాన ఘటనగా పరిగణించిన అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. విమానంలోని ఇద్దరు పైలట్లకు నిబంధనల ప్రకారం సైకోయాక్టివ్ సబ్‌స్టెన్స్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

**పైలట్‌కు తొలుత అనుమానాస్పద ఫలితం**

ఫ్లైట్ కమాండర్‌కు నిర్వహించిన ప్రాథమిక పరీక్షలో మరింత నిర్ధరణ అవసరమయ్యే ఫలితం వచ్చింది. దీంతో అతడి నమూనాలను ల్యాబ్?కు పంపారు. ఆగస్టు 9న పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆ విషయాన్ని వెల్లడించింది. తాజాగా నిర్వహించిన నిర్ధరణ పరీక్షలో పైలట్ మారిజువానా వినియోగించినట్లు తేలిందని అధికార వర్గాలు తెలిపాయి. దర్యాప్తు, పరీక్షల ప్రక్రియ పూర్తయ్యే వరకు విమానంలోని ఇద్దరు సిబ్బందిని ఇప్పటికే డీజీసీఏ రోస్టర్ నుంచి తప్పించింది. ఆ అంశంపై అధికారిక దర్యాప్తు పూర్తయ్యే వరకు ఎలాంటి తుది నిర్ణయానికి రావద్దని అధికారులు సూచిస్తున్నారు.

**ఎయిరిండియా సీఈవో భేటీ**

అదే సమయంలో ఎయిరిండియా సీఈవో, ఎండీ క్యాంప్‌బెల్ విల్సన్ మంగళవారం ఢిల్లీలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏ ఉన్నతాధికారులను కలిశారు. ఎయిరిండియా నుంచి సీనియర్ అధికారులు కూడా ఆ సమావేశంలో పాల్గొన్నారు. మీటింగ్ పూర్తైన తర్వాత క్యాంప్‌బెల్ విల్సన్ మీడియాతో మాట్లాడుతూ, దర్యాప్తు పురోగతిపై మంత్రిత్వ శాఖకు సమాచారం అందించేందుకే సమావేశం జరిగినట్లు తెలిపారు. దర్యాప్తు స్థితిగతులను వివరించామని, తదుపరి వివరాలను పౌర విమానయాన మంత్రి వెల్లడిస్తారని చెప్పారు.

**దర్యాప్తుపై ఎయిరిండియా స్పష్టత**

ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నందున ఎలాంటి పరిశీలనలు లేదా ఫలితాలపై తాము వ్యాఖ్యానించలేమని ఎయిరిండియా సోమవారం స్పష్టం చేసింది. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (×జూూా) అనెక్స్-13 నిబంధనల ప్రకారం ఏఏఐబీ దర్యాప్తు చేస్తోందని తెలిపింది. దర్యాప్తు సంస్థలకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని ఎయిర్ ఇండియా పేర్కొంది. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఎలాంటి ఊహాగానాలకు తావివ్వకూడదని సూచించింది విమానం తయారీ సంస్థ ఎయిర్‌బస్ కూడా దర్యాప్తులో సాంకేతిక సహకారం అందిస్తోంది. ×జూూా అనెక్స్-13 నిబంధనలకు అనుగుణంగా సంబంధిత దర్యాప్తు సంస్థలకు అవసరమైన సాంకేతిక సమాచారాన్ని అందిస్తున్నట్లు ఎయిర్‌బస్ తెలిపింది. నిపుణుల బృందాన్ని కూడా దర్యాప్తుకు సహకరించేందుకు పంపుతున్నట్లు పేర్కొంది. అదే సమయంలో ఫ్రాన్స్‌కు చెందిన విమాన ప్రమాద దర్యాప్తు సంస్థ బీఈఏ కూడా ఏఏఐబీకి సహకరిస్తోంది. విమానం రూపకల్పన, తయారీకి సంబంధించిన సాంకేతిక వివరాలు, అవసరమైన డాక్యుమెంట్లను అందించనుంది.

**అన్ని అంశాలపై ఏఏఐబీ దర్యాప్తు**

విమానం ఎత్తు ఒక్కసారిగా ఎందుకు తగ్గింది? అందుకు దారితీసిన పరిస్థితులు ఏంటి? అనే అంశాలపై ఏఏఐబీ దృష్టి సారించింది. విమానంలోని సాంకేతిక వ్యవస్థలు, ఫ్లైట్ డేటా, నిర్వహణ రికార్డులు, సిబ్బందికి సంబంధించిన వివరాలు, వైద్య సమాచారం, మానవ సంబంధ అంశాలను పరిశీలిస్తోంది. ఘటనకు సంబంధించిన అన్ని ఆధారాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే కారణాలను నిర్ధరిస్తామని ఏఏఐబీ స్పష్టం చేసింది. ఏ ఒక్క సమాచారం ఆధారంగా కూడా ఘటనకు కారణాన్ని నిర్ధారించవద్దని కోరింది. దర్యాప్తు పూర్తయ్యే వరకు కొన్ని రికార్డులు, వాంగ్మూలాలు, వైద్య సమాచారాన్ని గోప్యంగా ఉంచాల్సి ఉంటుందని ఏఏఐబీ తెలిపింది. దర్యాప్తు ప్రక్రియకు భంగం కలిగించేలా అసంపూర్తి లేదా ధ్రువీకరణ లేని సమాచారంపై నిర్ధారణలకు రావద్దని మీడియా, ప్రజలను కోరింది.

**త్వరలో ప్రాథమిక నివేదిక**

ఘటనకు సంబంధించిన అన్ని సాంకేతిక, నిర్వహణ, మానవ సంబంధ అంశాలను పరిశీలించిన అనంతరం ఏఏఐబీ ప్రాథమిక నివేదికను నిర్ణీత గడువులో విడుదల చేయనుంది. అనంతరం దర్యాప్తు పురోగతికి అనుగుణంగా మరిన్ని వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతామని సంస్థ తెలిపింది. విమాన భద్రతే దర్యాప్తు ప్రధాన లక్ష్యమని ఏఏఐబీ స్పష్టం చేసింది.

# మెట్రో రైలుపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)
అధికారులను ఆదేశించారు. ఈ కారిడార్?లో మెట్రో పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టాలని చెప్పారు. మెట్రో విస్తరణకు కోసం పెండింగ్?లో ఉన్న భూ సేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రోజురోజుకు పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రయాణీకుల రద్దీకి తగినట్టుగా మెట్రో రైల్?కు అదనపు బోగీలను జత చేయాలని సూచించారు. మెట్రో రైల్ కోచ్‌లను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**గ్లోబల్ సమ్మిట్‌పై అధికారులతో చర్చ**

మెట్రో రెండో ఫేజ్?లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకు ఏడున్నర కిలోమీటర్ల కారిడార్ కోసం ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రోను సంప్రదించి సలహాలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. డిసెంబర్?లో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?పై కూడా అధికారులతో రేవంత్ రెడ్డి చర్చించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ వ్యాపార రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్?లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.

**పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించాలి**

తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, గత సంవత్సరం నిర్వహించిన సమ్మిట్?లో తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పురోగతికి సంబంధించి పూర్తి వివరాలను ఇవ్వాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. సమావేశంలో సీఎం సలహాదారు రామకృష్ణరావు, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు ఎన్వీఎస్ రెడ్డి, సర్ఫరాజ్ అహ్మద్, అజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జలాశయాలకు తగ్గిన వరద ప్రవాహాలు

(మొదటి పేజీ తరువాయి)
ఈ రెండింటిలో కలిపి ప్రస్తుతం కేవలం ఐదు టీఎంసీలకు లోపే ఖాళీ ఉంది. అయినా 90 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తే 35 వేల క్యూసెక్కులను మాత్రమే బయటకు వదిలారు. ప్రియదర్శిని జూరాలకు 35 వేల క్యూసెక్కులు వస్తే, దిగువకు జల విద్యుదుత్పత్తి ద్వారా 23 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. మరో 5 వేల క్యూసెక్కుల నీటిని ఎత్తిపోతల పథకాలు, జూరాల కుడి, ఎడమ కాల్వల నుంచి మళ్లిస్తున్నారు.

**ప్రవాహం పెరిగితేనే ప్రాజెక్టుల్లో కళ**

శ్రీశైలం ప్రాజెక్టులో 215.8 టీఎంసీలకు గానూ 182.6 టీఎంసీల నిల్వ ఉంది. 23,445 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండగా, ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్తు కేంద్రం ద్వారా విద్యుదుత్పత్తి చేస్తూ 35,315 క్యూసెక్కులు కిందికి విడుదల చేస్తున్నారు. తుంగభద్రలో 105 టీఎంసీలకు గానూ 80 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 42,450 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. ఈ సమయంలో అటు ఆలమట్టి, ఇటు తుంగభద్రలోకి ప్రవాహం పెరిగితేనే శ్రీశైలం నిండటంతో పాటు నాగార్జునసాగర్‌లో కూడా నీటి నిల్వలు పెరుగుతాయి.

**శ్రీరాసాగర్‌లోకి 16 వేల క్యూసెక్కులే**

గోదావరిలో కూడా అన్ని రిజర్వాయర్లలోకి ప్రవాహాలు చాలా మేరకు తగ్గాయి. శ్రీరామసాగర్‌లోకి ప్రస్తుతం 16,417 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. ప్రస్తుతం 42 టీఎంసీలు ఉండగా, మరో 38.5 టీఎంసీలు వస్తే గానీ ఈ ఎస్సారెస్పీ నిండే అవకాసం లేదు. రిజర్వాయర్ నిండితేనే ఆయకట్టుకు నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. పూడిక కారణంగా ఎస్సారెస్పీ రిజర్వాయర్ సామర్థ్యం 80.5 టీఎంసీలకు పడిపోయింది. ఎగువన మహారాష్ట్రలోని జైక్వాడిలో నీటి నిల్వ పూర్తిస్థాయిలో ఉండటంతో వచ్చే 10 వేల క్యూసెక్కుల నీటిని మాత్రమే దిగువన ఉన్న శ్రీరామసాగర్? ప్రాజెక్టుకు వదులుతున్నారు. నిజాంసాగర్‌లోకి 4 వేలు, ఎల్లంపల్లిలోకి 5,800 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది.

# డిపాజిటర్ల డబ్బుతో జల్సాలు



## ● బయటకు వస్తున్న 'మాషా అల్లా' సంస్థ లీలలు

**టీ మీడియా , ఆగస్టు 1 1 , విజయవాడ :**
విజయవాడలో బోర్డు తిప్పేసిన మాషా అల్లా ఎంటర్‌ప్రైజెస్ కేసులో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. భారీగా ఆదాయం వస్తుందని ఆశపెట్టి ప్రజల నుంచి కోట్లలో డిపాజిట్లు వసూలు చేసిన నిర్వాహకులు ఆ మొత్తాని ఆస్తులు పోగేసేందుకు, జల్సాలకు వినియోగించారు. ఇప్పుడు దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఒకొక్కటిగా బయటికి వస్తున్నాయి.

డిష్-క్లీనింగ్ స్క్రబ్బర్ల కుంభకోణంలో భాగమైన 'మాషా అల్లా ఎంటర్‌ప్రైజెస్' సంస్థ నిర్వాహకుడు పసుపులేటి అంకుశం పాల్పడిన మోసపూరిత కార్యకలాపాలకు సంబంధించిన వివరాలు క్రమంగా వెలుగులోకి వస్తున్నాయి. అతను డిపాజిట్లు సేకరించి, స్క్రబ్బర్లను ప్యాకేజింగ్ చేసే పనిని వ్యక్తులకు అప్పగించాడు. అయితే, ప్యాక్ చేసిన వస్తువులను అమ్మకుండా, వాటిని గిడ్డంగులలో నిల్వ చేశాడు. ఇదంతా ముందుగా ప్లాన్ చేసుకున్న పథకంలో భాగం.

ఉత్పత్తులను మార్కెట్‌లో అమ్ముతున్నారని, దాని ద్వారా వచ్చే లాభాలను డిపాజిటర్లకు నెలవారీ "జీతాలు" చెల్లించడానికి ఉపయోగిస్తున్నారని ప్రజలను నమ్మించి అతను పెద్ద మొత్తంలో డబ్బును సేకరించాడు. వీలైనన్ని ఎక్కువ డిపాజిట్లు సేకరించి, ఆ తర్వాత కార్యకలాపాలను మూసివేయడమే అతని పథకం అని నిర్ధారించారు. ఈ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందం (ాxు) విచారణ ప్రారంభించింది. అతను పశ్చిమ బెంగాల్ నుంచి ముడి పదార్థాలను సేకరించాడు, కానీ తన జీఎస్టీ ఫైలింగ్‌లలో నిర్దిష్ట పార్టీలకు చేసిన అమ్మకాలను ప్రకటించలేదు. కార్యాలయంలో పోలీసులు జరిపిన తనిఖీలలో ఎటువంటి ముఖ్యమైన ఆధారాలు లభించలేదు. కేవలం ఒక కంప్యూటర్ మాత్రమే దొరికింది. అధికారులు ప్రస్తుతం దానిలోని డేటాను విశ్లేషిస్తున్నారు.

కడపలో రిజిస్టర్ అయిన కంపెనీ
నిందితుడు అంకుశం కడప వాస్తవ్యుడని వెల్లడైంది. అతను కడపలో 'మహ్మద్' అనే పేరుతో కంపెనీని రిజిస్టర్ చేశాడు. మాషా అల్లా ఎంటర్‌ప్రైజెస్ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 45 చిన్న గిడ్డంగులను నిర్వహిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ వ్యాపారంలోకి ప్రవేశించడానికి ముందు, నిందితుడు కోళ్ల పెంపకం, పశువుల దాణా వ్యాపారంలో ఉండేవాడు. అతను డిపాజిటర్లకు ఒక్కో స్క్రబ్బర్-ప్యాకేజింగ్ యంత్రాన్ని రూ.30,000కు విక్రయించాడు. అయితే ఆ యంత్రం అసలు ఖరీదు రూ.7,000 నుంచి రూ.10,000 మధ్య ఉంటుందని అంచనా. ఈ విధంగా అతను పంపిణీదారులను, డిపాజిటర్లను అన్ని విధాలుగా మోసం చేశాడు. 10వ తేదీన బకాయి జీతాలు చెల్లిస్తానని వాట్సాప్ సందేశాలు పంపినప్పటికీ, అతను సోమవారం కార్యాలయానికి హాజరు కాలేదు.

**బాండ్లపై ప్రత్యేక దృష్టి**

సోమవారం రాత్రి నాటికి, సుమారు 663 మంది బాధితులు పోలీసులను ఆశ్రయించారు. వారు కంపెనీకి చెల్లించిన మొత్తం రూ.10 కోట్లుగా అంచనా వేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న బాధితుల నుంచి అధికారులు వివరాలు సేకరించి నమోదు చేస్తున్నారు. అతను ప్రతి డిపాజిటర్‌కు నాన్-జ్యుడీషియల్ స్టాంప్ పేపర్‌పై తయారు చేసిన బాండ్లను జారీ చేశాడు. పోలీసులను ఆశ్రయిస్తున్న వారితో పాటు, వాస్తవంగా జారీ చేసిన బాండ్ల మొత్తం సంఖ్యను నిర్ధారించడంపై అధికారులు దృష్టి సారిస్తున్నారు. ఈ సమాచారం కోరుతూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగానికి ఒక లేఖ పంపించారు. అందిన వివరాల ఆధారంగా బాధితుల తుది సంఖ్యను నిర్ధారించే అవకాశం ఉంది. నిందితుల ఫోన్ నంబర్లకు అనుసంధానించిన బ్యాంక్ ఖాతా వివరాలను కూడా పోలీసులు సేకరిస్తున్నారు. అయితే, ఇప్పటివరకు నిందితుల ఆచూకీ లభించలేదు.

# ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

**టీ మీడియా ,ఆగష్టు 11, ఆళ్లపల్లి:**
ఆళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు.?వైద్య కేంద్రంలో సిబ్బంది హాజరు, పనితీరుతో పాటు ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణను స్వయంగా ఆరా తీశారు. అనంతరం రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఉచిత మందుల నిల్వలను తనిఖీ చేశారు. రాబోయే వర్షాకాలం/సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా వైద్య సేవలు అందించాలని సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.?అనంతరం పి.హెచ్.సి సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను



ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్హెచ్ఓ డాక్టర్ ప్రతాప్, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపీలాల్వైత్ ఎడ్యుకేటర్ టి. రమాదేవి, హెచ్ఈఓ రామకృష్ణలతో పాటు ఎం.ఎల్.హెచ్.పి లు, జూనియర్ అసిస్టెంట్, ఏఎన్ఎమ్ లు, హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, ఎఫ్.ఎన్.ఓ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మండల పరిషత్ సమావేశం

**టి మీడియా, ఆగస్టు 11, కూసుమంచి:**
పాలేరు నియోజకవర్గ పరిధిలో ని కూసుమంచి మండల ప్రజా పరిషత్ సమీక్ష సమావేశం బుధవారం జరుగుతుంది. మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్ అధ్యక్షతన సమావేశ మందిరములో జరుగునున్న సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుందని కూసుమంచి మండల అభివృద్ధి అధికారి తాటిపాముల జస్వంత్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా గ్రామపంచాయతీ మౌలిక వసతుల కల్పన అభివృద్ధికి వి బిగ్రామ స్కీంబిజి స్కీం వినియోగించడం, పదార్థ కాంపోనెంట్ పనుల పురోగతి సమీక్ష జరుగునుంది. జలసరి ( నీటి సంరక్షణ పనులు ), శౌచవాలయం, ఎస్ డబ్ల్యూ ఎం నియమాలు 2026 అమలు విధానంపై సమీక్ష జరగనుంది. అలాగే 16వ ఆర్థిక సంఘం గ్రాంట్ల వినియోగం, గ్రామపంచాయతీల సొంత ఆదాయం పెంపు చేసుకోవడంపై, ప్రధానంగా గ్రామాలలో ప్రస్తుతం వీధి కుక్కల నిర్మూలన, ఏ బి సి ఏర్పాటు, మంకీ సమస్య తదితర వాటిపై సమీక్ష జరుగుతుందని, కావున మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, అలాగే మండల పరిధిలోని ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు సకాలంలో సమీక్ష సమావేశం కు హాజరుకావాలని కూసుమంచి ఎం పి డి ఓ తాటిపాముల జస్వంత్ కుమార్ కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తాం

**⏭ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి.**

**టీ.మీడియా,ఆగస్టు11,చింతూరు:**
ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి మంగళవారం చింతూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకుని ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం, మౌలిక వసతులు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ముకునూరు, చిడుమూరులో ఇంటింటి తెలుగుదేశంచింతూరు మండల పర్యటనలో భాగంగా ముకునూరు, చిడుమూరు గ్రామాల్లో నిర్వహించిన 'ఇంటింటి తెలుగుదేశం'



కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పాల్గొన్నారు. గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను నేరుగా కలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలు, అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కోట్ని బాలాజీతో పాటు పలువురు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధ్యక్షుడుగా రాజేందర్

**టీమీడియా,ఆగస్టు 11,కురవి:**
కాంగ్రెస్ కొరవి గ్రామ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా మూకరి వెంకన్న ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మంగళవారం కొరవి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ కమిటి ఎన్నికలు నిర్వహించడం జరిగింది.గ్రామ అధ్యక్షుడిగా నారాయణ రాజేంద్ర కుమార్, ఉపాధ్యక్షుడుగా బాదే వీరభద్రం, ప్రధాన కార్యదర్శిగా మండల రామచంద్రు, కార్యదర్శిగా బానోతు లక్ష్మణ్ నాయక్,ముఖ్య సలహాదారుడిగా బెడద వీరన్నను,గ్రామ యూత్ అధ్యక్షుడిగా కొత్త యాకరాజు, బీసీ సెల్ అధ్యక్షుడిగా తరాల వీరన్న,ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా మూకరి వెంకన్న లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దడిగల శరత్ కుమార్, మాజీ



మండల పార్టీ ప్రధాన కార్యదర్శిఅవిరా మోహన్ రావు, కురవి ఉపసర్పంచ్, ఎర్ర నాగేశ్వరరావు, కురవి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తీర్చిన బీజేపీ నాయకులు

**టి మీడియా ,ఆగస్టు 11 ,ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు భాజపా రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో లోక్సభ సభ్యురాలు డీకే అరుణ సూచనల మేరకు మంగళవారం ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి సొంత నిధులతో బోరు వేయించారు. ఒక బోరులో డ్రిల్లింగ్ సందర్భంగా నీరు రాకపోవడంతో మరో బోరును సైతం త్వరలోనే వేయించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా స్థానిక భాజపానాయకులు వివరించారు. భూగర్భ జలాల నిపుణులతో, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో మరో బోరు వేయించేందుకు బాధ్యత తీసుకుంటామని ఈ సందర్భంగా భాజాప నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో భాజపాసీనియర్ నాయకులు అశ్విని కుమార్, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆంజనేయులు.ముదిరాజ్ జిల్లా నాయకుడు ఆనంద్, పట్టణ అధ్యక్షుడు మండల సూరి, పట్టణ కార్యదర్శి చందు, భాజపా కౌన్సిలర్లు జిందే జ్యోతి, భరత్, చెట్ల లలిత, విష్ణువర్ధన్ రెడ్డి.బోరెల్లి రాము, నరేందర్.డాన్స్ మాస్టర్ బాలు, కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాకే మస్కా కొట్టి






**⏭ రాత్రికి రాత్రే బోర్డులు మార్చేసి**

**టి మీడియా , ఆగస్టు 11 , హైదరాబాద్ :**
భూ కబ్జాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రానే కొందరు కబ్జాదారులు బురిడీ కొట్టిస్తున్నారు. ప్రజా ఫిర్యాదుల మేరకు ప్రజోపయోగ స్థలాల సంరక్షణకు చర్యలు చేపడుతుంటే రాత్రికి రాత్రే బోర్డులను తొలగిస్తూ కబ్జాలు కొనసాగిస్తున్నారు. బోడుప్పల్ సర్కిల్ చెంగిచర్లలోని వివిధ కాలనీల్లో ఇటీవల ఈ తరహా ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి.

**రూ.15 కోట్ల స్థలం కొట్టేసేందుకు స్కెచ్**
చెంగిచర్ల జయప్రద కాలనీలో రూ.15 కోట్ల విలువ చేసే 4400 చదరపు గజాలను లే-అవుట్లో భాగంగా పార్కు, పాఠశాల, ఆసుపత్రి, దేవాలయం, వాణిజ్య అవసరాల కోసం ఖాళీగా వదిలేశారు. ప్రజోపయోగ స్థలాలు కబ్జాల పాలవుతున్నాయని కాలనీవాసులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హైడ్రా యంత్రాంగం వాటి సంరక్షణకు సూచికలను ఏర్పాటు చేసింది. కాగా హైడ్రా ఏర్పాటు చేసిన కంచెను కబ్జాదారులు తొలగించారు. ఆ ప్రాంతంలో నిర్మాణాలకు తెరలేపారు. దీనిపై హైడ్రా ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అదే కాలనీకి చెందిన ఇద్దరిపై కేసు నమోదయింది.

**చిన్నక్రాంతి కాలనీలోనూ**
చిన్నక్రాంతి కాలనీలోనూ ఇదే తరహా ఘటన చోటు చేసుకుంది. వాణిజ్య స్థలాలను కాపాడేందుకు హైడ్రా సూచిక బోర్డు ఏర్పాటు చేసింది. అయితే వాటిని తొలగించి మరీ నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు. సర్వే నంబరు 114, 118, 120, 121లోని 1800 చదరపు గజాల చుట్టూ కబ్జాదారులు వాలిపోతున్నారు.

**సుద్దకుంట వద్ద**
బోడుప్పల్ సుద్దకుంట ప్రాంతంలో ఎఫ్టీఎల్, బఫర్జోన్లోనూ 1000 చదరపు గజాలకు చుట్టూ ప్రహరీ నిర్మాణం తీవ్ర కలకలం సృష్టిస్తోంది.

**వారిపై కఠిన చర్యలు తప్పవు**
ప్రభుత్వ భూములు, కాలనీల్లో ప్రజోపయోగ స్థలాలను కబ్జా చేస్తే ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించేది లేదని హైడ్రా ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ఆక్రమణకు గురైన పార్కు స్థలానికి హైడ్రా రక్ష**
హైదరాబాద్ మహా నగరంలో ప్రభుత్వ ఆస్తులు, చెరువుల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న హైడ్రాకు నగరంలో ప్రజల నుంచి మద్దతు లభిస్తోంది. హైడ్రా మద్దతుగా నగరంలో పలుచోట్ల ర్యాలీలు చేపడుతున్నారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ హైడ్రాకు, కమిషనర్ రంగనాథ్కు మద్దతుగా నిలుస్తున్నారు. తమ ప్రాంతంలో గతంలో ఆక్రమణకు గురైన పార్కు స్థలాన్ని హైడ్రా రక్షించినట్లు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రూ.కోట్ల విలువైన భూమిని కాపాడినందుకు రంగనాథ్కు కృతజ్ఞతలు చెబుతున్నారు.

**హైడ్రాకమిషనర్కు మద్దతుగా పెద్దఎత్తున నినాదాలు**
హైడ్రా కమిషనర్ రంగనాథ్కు సంఘీభావంగా మస్కి చెరువు పరిరక్షణ కోసం ఇటీవల స్థానికులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చారు. సాయి గౌతమ్ కాలనీ నుంచి మొదలైన ఆ ర్యాలీ పెంటయ్య కాలనీ, గీతాంజలి వేదిక్ స్కూల్ మీదుగా మస్కి చెరువు వరకు ఉత్సాహంగా సాగింది. ఖలీ కుతుబ్షా కాలనీ, పెంటయ్య కాలనీలతో పాటు పరిసర ప్రాంతాల్లోని అపార్ట్మెంట్ల వాసులు, పర్యావరణప్రేమికులు ఆర్యాలీలో పాల్గొన్నారు. 'సేవ్ అండ్ డెవలప్ మస్కి లేక్' అంటూ ప్లకార్డులు పట్టుకుని హైడ్రాకమిషనర్కు మద్దతుగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. మన ప్రాంతం, మన పర్యావరణం, భవిష్యత్ తరాల కోసం చెరువులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్రంలో భారీ మార్కెట్?



**⏭ రూ.200 కోట్లతో నిర్మాణం!**

**టి మీడియా , ఆగస్టు 1 1 , హైదరాబాద్ బ్యూరో :**
ఈ ఏడాది ఎల్?నినో కారణంగా వరి పంటలపై పూర్తి స్థాయిలో ప్రభావం పడనుందన్న విషయాన్ని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల కార్యాచరణకు సిద్ధమైంది. ఆ ప్రణాళికలో భాగంగా హైదరాబాద్? శివారులో రైతుల కోసం పూలు, కూరగాయల మార్కెట్?ను నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. వాటిలో సకల సదుపాయాలు కల్పించనున్నారు. దీనికి తక్షణమే డీపీఆర్?ను రూపొందించాలని ప్రభుత్వం మార్కెటింగ్ శాఖను ఆదేశించింది.

**అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్?**
రంగారెడ్డి జిల్లా మొయినాబాద్? మండలంలో 39 ఎకరాల్లో రూ.200 కోట్లు ఖర్చు చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ మార్కెట్?ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ హిమాయత్నగర్ గ్రామంలోని సర్వే నం.151/పీలో 15.25 ఎకరాలు, అజీజ్నగర్లోని సర్వే నం.176/పీలో 23.22 ఎకరాలు కలిపి మొత్తం 39.07 ఎకరాలను కేటాయించింది. వాటిని తాజాగా మార్కెటింగ్ శాఖకు బదలాయించింది.

**భారీ స్థాయిలో మార్కెట్కు కసరత్తులు**
ఇప్పటి వరకు బెంగళూరులోని కృష్ణరాజేంద్ర మార్కెట్? దేశంలోనే పెద్ద పూల మార్కెట్?గా పేరొందింది. అయితే ఈ మార్కెట్?ను దానికంటే భారీగా నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని తెలుస్తోంది. దీంతో మార్కెటింగ్ శాఖ డీపీఆర్ రూపకల్పనకు కసరత్తు ప్రారంభించింది. మార్కెటింగ్? అధికారులు ఇప్పటికే అక్కడకు వెళ్లి అధ్యయనం చేసి వచ్చారు. నిల్వ కోసం శీతల గిడ్డంగులు, భారీ భవన నిర్మాణాలు, ఫ్లాట్ఫారాలు, పార్కింగ్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు.

**ఎగుమతులకు అనుకూలంగా**
ప్రస్తుతం నిర్మించనున్న మార్కెట్? శంషాబాద్? విమానాశ్రయానికి సమీపంలో ఉంది. అలాగే ఈ అజీజ్నగర్, హిమాయత్నగర్లు ఓఆర్ఆర్కు సమీపంలో ఉన్నాయి. దీంతో అక్కడి నుంచి ఉమ్మడి రంగారెడ్డి, మెదక్, మహబూబ్నగర్, నల్గొండ, వరంగల్ తదితర జిల్లాల నుంచి రవాణాకు అనుకూలంగా ఉంటుంది. దీంతో చాలా వరకు ఎగుమతులకు అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

**రాష్ట్రంలో పూల మార్కెట్ లేదు**
ప్రస్తుతం హైదరాబాద్లోని గుడి మల్కాపూర్ మార్కెట్లోనే కూరగాయలతో పాటు పూలను కూడా అమ్ముతున్నారు. అయితే రాష్ట్రంలో ఇప్పటివరకు పూల విక్రయం కోసం ప్రత్యేక మార్కెట్ లేదు. తెలంగాణవ్యాప్తంగా 4,402 ఎకరాల్లో వివిధ రకాల పూలను, 1.03 లక్షల ఎకరాల్లో కూరగాయలను పండిస్తున్నారు. ఇందులో రాజధాని చుట్టుపక్కల జిల్లాల రైతులే 60 శాతం పండిస్తున్నారు. కానీ సరైన మార్కెటింగ్ సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయి పూలు, కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త పెన్షన్ ల కొరకై దరఖాస్తుల స్వీకరణ

**టీ మీడియా, ఆగస్టు 11, రామకృష్ణాపూర్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశముల మేరకు చేయూత పెన్షన్ లు మంజూరి చేయుట కొరకై దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించబడినది. ఈనెల 31.08.2026 వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుంది.కావున ఆర్కేపి పట్టణంలోని అర్హులైన లబ్దిదారులు వితంతు, ఒంటరి మహిళ, వికలాంగులు, చేనేత కార్మికుల పెన్షన్, ఫైలేరియా రోగులు, కల్లు గీత కార్మికులు, డయాలసిస్, తలసేమియా, సికల్ సెల్ అందరూ కూడా పూర్తి వివరములతో కూడిన దరఖాస్తు ఫారమును క్యాతనపల్లి కార్యాలయము నందు ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కౌంటర్ నందు మీ యొక్క దరఖాస్తులు సమర్పించవలసినదిగా పుర కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు.



# కాలువ కబ్జా కోసం కొత్త ఎత్తుగడ

- ⏭ స్లాబ్ మార్గాన్ని గేట్లతో మూసివేసే ప్రయత్నం
- ⏭ మున్సిపల్ అధికారుల తీరుపై అనుమానం
- ⏭ ఫంక్షన్ హాల్‌పై చర్యలు శూన్యం

**టీ మీడియా, ఆగస్టు 11, ఖమ్మం బ్యూరో:**
ఖమ్మం నగరం నడిబొడ్డున కోట్ల విలువ చేసే ఇరిగేషన్ శాఖకు చెందిన (గొల్లపాడు) కాలువకు ప్రభుత్వ నిధులతో స్లాబ్ వేయించి, దానిని కబ్జా చేసే ప్రయత్నంపై టీ మీడియా వరుస కథనాలతో బెడిసికొట్టింది. ఉన్నతాధికారుల జోక్యంతో మంగళవారం ఉదయాన్నే కబ్జాదారుడు కాలువపై అడ్డంగా ఏర్పాటు చేసిన ఆర్చిని తొలగించాడు. అయితే, తిరిగి కాలువ స్లాబ్‌ను కలుపుకొని శాశ్వతంగా గేట్లు ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు మున్సిపల్‌లోని కీలక ఉద్యోగి సహకారం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.
అదే ప్రాంతంలో ఉన్న అనుమతి లేని ఫంక్షన్ హాల్ విషయంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. ఇరిగేషన్ శాఖకు చెందిన ఈ కాలువ నిర్వహణ మున్సిపాలిటీలో ఉండటంతో.. ఆస్తి ఒకరిది, పెత్తనం మరొకరిది అన్నట్లుగా పరిస్థితి మారింది. కాలువ స్థలం కబ్జాకు గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత ఏ ప్రభుత్వ శాఖదన్న చర్చ ప్రారంభమైంది.

**ఎంపీ నిధులతో స్లాబ్**
మామిళ్లగూడెం రవి స్వీట్ పక్కన ఉన్న ఈ కాలువలో కేవలం ఒకరి ప్లాట్ వరకు గతంలో ఖమ్మం ఎంపీ నిధుల నుంచి స్లాబ్ వేయడానికి నిధులు ఇచ్చారు. మిగిలిన కాలువ భాగానికి కూడా స్లాబ్ వేస్తే మామిళ్లగూడెంలోకి వెళ్లడానికి మరో రహదారి ఏర్పడేది. చిరు వ్యాపారులు లేదా వాహనాల పార్కింగ్‌కు కూడా ఉపయోగపడేది.
అందుకు విరుద్ధంగా సగం కాలువ వరకు మాత్రమే స్లాబ్ వేయడంపై.. అది కబ్జా కోసమేనని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అందుకు నిదర్శనంగా స్లాబ్ వేసిన మార్గాన్ని





మూసివేసే విధంగా ఫంక్షన్ హాల్ నిర్వాహకుడు గేట్లు ఏర్పాటు చేసే ప్రయత్నం చేశాడు. గుంతలు తవ్వాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు అడ్డుకున్నారు. ఆ గేట్లు ఇప్పటికీ అక్కడే ఉన్నాయి. అప్పటి కబ్జా ప్రయత్నంపై చర్యలు లేకపోవడానికి ఆనాటి కార్పొరేటర్‌తో పాటు కొంతమంది అధికారులు సహకరించారనే ఆరోపణలు వినిపించాయి. తాజాగా తిరిగి గేట్లు ఏర్పాటు చేసి కబ్జా చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

**ఫంక్షన్ హాల్‌పై చర్యలు శూన్యం**
ఇరుకు రోడ్డులో, కనీసం ఒక్క కారు కూడా పట్టని ప్రదేశంలో, గాలి, వెలుతురు సక్రమంగా లేని భవనానికి 'ఫంక్షన్ హాల్' అని బోర్డు పెట్టి అద్దెకు ఇస్తున్నప్పటికీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఈ వ్యవహారంలో లక్షల రూపాయలు చేతులు మారాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
నిబంధనలకు విరుద్ధంగా, ప్రమాదకరంగా ఉన్న ఈ ఫంక్షన్ హాల్ నిర్వహణకు అధికారులు సహకరించడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**చిన్న గోడతో రక్షణ**
కాలువకు, ఫంక్షన్ హాల్‌కు మధ్య చిన్న పిట్టగోడ నిర్మించడం ద్వారా కోట్ల విలువ చేసే ఇరిగేషన్ స్థలం కబ్జాకు గురికాకుండా కాపాడవచ్చు. మున్సిపల్ బడ్జెట్‌లో చిన్న మొత్తంతోనే ఇందుకు ఏర్పాట్లు చేయవచ్చు. ఆ స్థలంలో వీధి వ్యాపారులకు ఉపాధి కూడా కల్పించవచ్చు. కాలువపై మొత్తం స్లాబ్ వేయడం ద్వారా మామిళ్లగూడెం ప్రాంతానికి ఇరువైపులా సులభమైన రవాణా సౌకర్యం కూడా ఏర్పాటు అవుతుంది. లేనిపక్షంలో కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**గల్లీలకు గేట్లను భూచిగా చూపి...**
నగరంలోని గుట్టల బజార్, మామిళ్లగూడెం తదితర ప్రాంతాల్లో నిరుపయోగంగా ఉన్న కొన్ని గల్లీలకు అక్కడి భవన యజమానులు మార్గాలను మూసివేసి గేట్లు ఏర్పాటు చేశారు. అదే తరహాలో మామిళ్లగూడెం రవి స్వీట్ పక్కన ఉన్న ఇరిగేషన్ కాలువ స్లాబ్ మార్గాన్ని గేట్లతో మూసివేసే ప్రయత్నం సాగుతున్నట్లు తెలుస్తోంది.

(ఆస్పత్రుల నుంచి ఫంక్షన్ హాళ్ల అక్రమాల చిట్టా వరకు.. మరో కథనంలో.)

# బాలికకు గర్భం



- ⏭ న్యాయం చేయాలంటూ తల్లి ఆవేదన

**టి మీడియా , ఆగస్టు 1 1 , కృష్ణాజిల్లా :**
ఏడు నెలల గర్భంతో మనోవేదనకు గురై మంచం పట్టిన తన బిడ్డకు న్యాయం చేయాలని ఆమె తల్లి వేడుకుంటోంది. భరోసా ఇచ్చిన వారంతా వివిధ కారణాలతో వెనకడుగు వేశారని, ఇప్పుడు ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నానని కన్నీటి పర్యంతమవుతోంది. చిక్కుముడిని తలపిస్తున్న ఈ ఉదంతం ఐసీడీఎస్, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, గ్రామ పెద్దలకు సవాల్‌గా మారింది.

**అసలేం జరిగిందంటే**
కృష్ణాజిల్లా కంకిపాడు మండలంలో ఓ బాలిక (17), అదే మండలానికి చెందిన బాలుడు (17) మధ్య పరిచయం ప్రేమగా మారి శారీరకంగా దగ్గరయ్యారు. దీంతో బాలిక గర్భం దాల్చినట్లు ఫిబ్రవరిలో గుర్తించారు. దీనిపై ఆరా తీసిన ఆమె తల్లి సదరు బాలుడి తల్లిదండ్రులు, బంధువుల దృష్టికి తీసుకువెళ్లింది. బాలుడు కూడా తన తప్పును ఒప్పుకొని బాలికను పెళ్లి చేసుకుంటానన్నాడు. ఇద్దరూ ఒకే సామాజిక వర్గంవారు కావడంతో వివాహానికి ఒప్పుకున్నారు. రూ.2 లక్షల వరకట్నం ఇవ్వాలని బాలుడి తల్లిదండ్రులు, బంధువులు డిమాండ్ చేశారు.
భర్త లేని కూలి చేసుకునే తన వద్ద అంత మొత్తం లేదని రూ.50 వేలు ఇస్తానని బాలిక తల్లి తెలిపింది. స్థానిక పెద్దలు రెండు కుటుంబాలకు నచ్చజెప్పడంతో సొమ్మును వీరిలో ఒకరి వద్ద ఉంచారు. ఇద్దరికీ మైనార్టీ తీరిన తర్వాత లాంఛనంగా వివాహం చేయడం, ఈలోగా సంప్రదాయబద్ధంగా బాలిక మెడలో బాలుడు తాళి కట్టే విధంగా ఒప్పించారు. దీనికి రూ.100 స్టాంప్‌పై అగ్రిమెంట్ రాసుకోడానికి అన్నీ సిద్ధం చేశారు. మైనార్టీ తీరకుండానే తాళి కట్టిస్తే తాము శిక్షార్హులమవుతామనే ఉద్దేశంతో ఈ ప్రతిపాదనను పెద్దలు వాయిదా వేశారు.

**మాట మార్చాడు**
బాలిక గర్భం దాల్చడంపై సంబంధిత ప్రభుత్వ సిబ్బంది పోలీసులకు తెలియజేశారు. దీనిపై ఉన్నతాధికారులు ప్రాథమిక విచారణ జరిపి బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇదంతా జరిగి కొన్ని నెలలు గడిచింది. బలహీనంగా ఉన్న బాలిక ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో హడావుడిగా ఆమెను బాలికా సంరక్షణ కేంద్రానికి తరలించారు. 'ఎనీమియా'తో బాధపడుతున్న బాలికకు రక్తం ఎక్కించినట్లు తెలుస్తోంది. ఆ ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఏకమై ఒత్తిడి తీసుకురావడంతో బాలుడు మాట మార్చాడు. ప్రభుత్వ శాఖల్లో పట్టున్న ఇద్దరు బాలుడి దగ్గరి బంధువులు వివాహానికి ససేమిరా అంటూ అడ్డు పడ్డారు. 'డీఎన్ఏ' పరీక్ష, ఇతరులతో సంబంధాలు తదితర అంశాలను లేవనెత్తారు.
అసలే బలహీనంగా ఉన్న నా కూతురు ఈ పరిణామాలతో మనోవేదనతో కుంగిపోతోందని బాధితురాలి తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. బాలికా సంరక్షణ కేంద్రంలోనే దగ్గరుండి బాగోగులు చూసుకోవడానికి అనుమతి కోరుతున్నట్లు వేడుకుంటుంది. ఇదే పరిస్థితి కొనసాగితే తల్లీబిడ్డల ప్రాణాలకు ప్రమాదమని అక్కడి వైద్యులు చెబుతున్నారని తెలిసిందని చెప్తుంది ఆ తల్లి. తెలిసీతెలియని వయసులో మోసపోయిన తమ బిడ్డకు న్యాయం చేయాలని వేడుకుంటుంది బాధితురాలి తల్లి.

# జెండాలను నేలపై పడేయకూడదు

- ⏭ ఫ్లాగ్ కోడ్‌ను పాటించాలి

**టి మీడియా , ఆగస్టు 1 1 , ఢిల్లీ బ్యూరో :**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు దేశం సిద్ధమవుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. జాతీయ జెండాను ప్రదర్శించే సమయంలో ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియాను తప్పనిసరిగా పాటించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా వేడుకల సందర్భంగా కాగితంతో తయారు చేసిన జాతీయ జెండాలను ఉపయోగించిన అనంతరం వాటిని నేలపై పడేయడం, ఎక్కడపడితే అక్కడ పారవేయకూడదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన "హర్ ఘర్ తిరంగా" ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ మేరకు అమిత్ షా తన ఎక్స్ ఖాతా ద్వారా ప్రజలకు పిలుపునిచ్చారు.

**త్రిరంగాకు తగిన గౌరవం ఇవ్వాలి**
జాతీయ జెండా కేవలం ఒక వస్త్రం కాదని, అది దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు, త్యాగాలకు ప్రతీక అని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. అందువల్ల జెండాను ప్రదర్శించే సమయంలో తగిన గౌరవం, మర్యాద పాటించాలని సూచించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున త్రిరంగా ర్యాలీలు, యాత్రలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రజలు కాగితం లేదా ఇతర అనుమతించిన వాటితో తయారు చేసిన చిన్న జెండాలను ఉపయోగిస్తుంటారు. అయితే కార్యక్రమాలు ముగిసిన తర్వాత వాటిని రోడ్లపై, చెత్త కుప్పల్లో లేదా నేలపై పడేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రం స్పష్టం చేసింది.

**అన్ని రాష్ట్రాలకు లేఖ**
జాతీయ జెండా ప్రదర్శనకు సంబంధించిన నిబంధనలు, విధానాలు, సంప్రదాయాలపై ప్రజలతో పాటు ప్రభుత్వ సంస్థలు, వివిధ ఏజెన్సీల్లో కూడా తగినంత అవగాహన లేదని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గుర్తించింది. ఈ నేపథ్యంలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేకంగా లేఖ పంపింది. జాతీయ జెండాకు ఎల్లప్పుడూ సముచితమైన, గౌరవప్రదమైన స్థానం కల్పించాలని కేంద్రం సూచించింది. ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియాలో పేర్కొన్న నిబంధనలను ప్రజలకు తెలియజేయడానికి



విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరింది. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా కూడా ప్రచారం నిర్వహించాలని రాష్ట్రాలకు సూచించింది.

**ఎలాంటి వస్త్రంతో జెండా తయారు చేయాలి?**
కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జాతీయ జెండాను చేతితో నేసిన లేదా యంత్రంతో తయారు చేసిన వస్త్రంతో రూపొందించవచ్చు. ఇందుకోసం పత్తి, పాలిస్టర్, ఉన్ని, పట్టు లేదా ఖాదీ వంటి వస్త్రాలను ఉపయోగించవచ్చని హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. జాతీయ జెండాను సాధారణ రోజుల్లోనూ, ప్రత్యేక సందర్భాల్లోనూ పౌరులు, ప్రైవేట్ సంస్థలు, విద్యాసంస్థలు ప్రదర్శించవచ్చు. అయితే జెండా గౌరవానికి, ప్రతిష్ఠకు ఎలాంటి భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2002కు, 2022 జులై 19న చేసిన సవరణలను కూడా కేంద్రం ప్రస్తావించింది. బహిరంగ ప్రదేశంలో లేదా పౌరుల ఇళ్లపై జాతీయ జెండాను పగలు, రాత్రి వేళల్లోనూ ప్రదర్శించవచ్చని పేర్కొంది. అయితే జెండాను ప్రదర్శించే సమయంలో అది శుభ్రంగా, గౌరవప్రదంగా ఉండాలి. పాడైపోయిన, చిరిగిపోయిన లేదా దెబ్బతిన్న జాతీయ జెండాను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రదర్శించకూడదని కేంద్రం స్పష్టం చేసింది.

**ఇతర జెండాలతో కలిపి వద్దు**
ఒకే స్తంభంపై జాతీయ జెండాతో పాటు ఇతర జెండాలను ఎగురవేయకూడదని కేంద్రం స్పష్టం చేసింది. అలాగే త్రివర్ణ పతాకం కంటే ఎత్తులో, దాని పైన లేదా దాని పక్కన మరే ఇతర పార్టీ జెండా లేదా అలంకరణ పట్టీలను ఉంచకూడదని తెలిపింది. జాతీయ జెండాను ప్రత్యేకమైన, గౌరవప్రదమైన స్థానంలోనే ప్రదర్శించాలని సూచించింది. ఫ్లాగ్ కోడ్‌లో పేర్కొన్న నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరింది. జాతీయ జెండాను ఏ వాహనంపైనైనా ఇష్టానుసారం ఎగురవేయడానికి అనుమతి లేదని కేంద్రం తెలిపింది. ఫ్లాగ్ కోడ్‌లోని నిర్దిష్ట నిబంధనల ప్రకారం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్లు వంటి ప్రముఖుల అధికారిక వాహనాలపై మాత్రమే జాతీయ జెండాను ప్రదర్శించవచ్చు. ఇతర వాహనాలపై జాతీయ జెండాను ఎగురవేయకూడదని స్పష్టం చేసింది.

**'హర్ ఘర్ తిరంగా'లో భాగస్వాములు కావాలి**
మరోవైపు, దేశవ్యాప్తంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అమిత్ షా ప్రజలను కోరారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ ఉద్యమం దేశ ప్రజలందరినీ ఏకం చేసే కార్యక్రమంగా నిలుస్తోంది. ఈ ఏడాది వందేమాతరం 150వ వార్షికోత్సవం కూడా జరుపుకుంటున్న నేపథ్యంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమానికి మరింత ప్రత్యేకత ఏర్పడింది. త్రిరంగా యాత్రలు, తిరంగా ర్యాలీలు, సామూహిక వందేమాతరం గీతాలాపన వంటి కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి. అలాగే ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయడంతో పాటు, కార్యక్రమంలో భాగంగా "హర్ ఘర్ తిరంగా అధికారిక వెబ్‌సైట్"లో తమ సెల్ఫీని అప్‌లోడ్ చేయాలి" అని అమిత్? షా ప్రజలను కోరారు. ఈ వెబ్?సైట్?లో ఆగస్ట్? 9 నుంచి 17 వరకు సెల్ఫీలను అప్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ఇప్పటికే 57వేలకు పైగా మంది తమ ?సెల్ఫీలను ఈ వెబ్?సైట్?లో అప్లోడ్? చేశారు.

# తెలంగాణలో తగ్గుతున్న



- ⏭ ప్రభుత్వ స్కూళ్ల సంఖ్య

**టి మీడియా , ఆగస్టు 1 1 , హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణలో ప్రభుత్వ స్కూళ్ల సంఖ్య క్రమంగా తగ్గుతున్నది. గడిచిన ఏడాదితో పోలిస్తే.. 2025–26 సంవత్సరంలో 1969 ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయి. మరో వైపు ప్రైవేటు స్కూళ్ల సంఖ్య మాత్రం రాష్ట్రంలో పెరుగుతున్నట్లు తెలిసింది. ఇదే వార్షిక సంవత్సరంలో రాష్ట్రంలో 771 ప్రైవేటు స్కూళ్ల సంఖ్య పెరిగినట్లు విద్యాశాఖకు చెందిన యునిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ డేటా ద్వారా వెల్లడైంది. గత పదేళ్లలో తెలంగాణలో యూడీఐఎస్‌ఈ ప్లస్ డేటా ప్రకారం ప్రైవేటు స్కూళ్ల సంఖ్య 41 శాతం పెరిగింది. వీటిల్లో విద్యార్థుల ఎన్‌రోల్మెంట్ 64.5 శాతంగా ఉన్నట్లు తెలిసింది.
మరో వైపు ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల నమోదు ప్రక్రియ క్షీణించింది. ఎన్‌రోల్మెంట్ 8 శాతం తగ్గినట్లు డేటా ప్రకారం తెలుస్తోంది. ప్రైవేటు స్కూళ్లు పేరెంట్స్, విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. అయితే కోవిడ్19 మహమ్మారి సమయంలో ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ఎన్‌రోల్మెంట్ పెరిగినా.. ఇప్పుడు మళ్లీ ఆ సంఖ్య తగ్గడం కొంత కలవరపడే అంశమే అవుతుంది. 2016–17 నుంచి 2025–26 మధ్య కాలంలో తెలంగాణలో ప్రభుత్వ స్కూళ్ల సంఖ్య 43,134 నుంచి 41,762కు పడిపోయింది. సుమారు 3.2% ప్రభుత్వ స్కూళ్లు మూతపడినట్లు తెలుస్తోంది.

# వెంచర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



**టి మీడియా , ఆగస్టు 11 , మధిర :**
మధిర--వైరా మార్గంలో పీవీఆర్ కళ్యాణమండపం ఎదురుగా ఉన్న రియల్ ఎస్టేట్ వెంచర్‌లో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడు హత్యకు గురై ఉండవచ్చున్న అనుమానంతో పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.
మంగళవారం ఉదయం వెంచర్ పరిధిలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు మధిర పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మధిర టౌన్ ఎస్ఐ నవిత సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహం ఉన్న పరిస్థితిపై అనుమానాలు వ్యక్తం కావడంతో ఆధారాల సేకరణకు ఖమ్మం నుంచి క్లూస్ టీమ్‌ను రప్పించారు. నిపుణుల సహకారంతో ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాల కోసం పరిశీలన చేపట్టారు.

**ఎక్కడో హత్య చేసి తెచ్చి పడేశారా?**
మృతుడిని మరెక్కడైనా హత్య చేసి, అనంతరం రాత్రి సమయంలో వాహనంలో తీసుకొచ్చి వెంచర్‌లో పడేసి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే మృతుడి మరణానికి గల కారణాలు ఇంకా నిర్ధారణ కాలేదు. మృతుడు ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అనే వివరాలను తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. చుట్టుపక్కల పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన మిస్సింగ్ కేసుల వివరాలను సేకరిస్తున్నారు. ఘటనపై మధిర టౌన్ సీఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్టీసీ డిపోలో విషాదం




● డ్రైవర్ నిర్లక్ష్యంతో మెకానిక్ సంతోష్ మృతి

**టి మీడియా , ఆగస్టు 1 1 , హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు బ్రేక్ తనిఖీ చేస్తుండగా బస్సు కింద పడి మెకానిక్ సంతోష్ (39) మృతిచెందాడు. డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. విధుల్లో భాగంగా బ్రేక్ సమస్య తలెత్తిన ఓ ఆర్టీసీ బస్సుకు సంతోష్ కుమార్ మంగళవారం ఉదయం మరమ్మతులు చేశాడు. రిపేర్ అనంతరం బస్సు కింద నుంచి సంతోష్ బయటకు వచ్చేలోపే డ్రైవర్ బస్సును స్టార్ట్ చేసి ముందుకు తీసుకెళ్లాడు. దీంతో బస్సు చక్రాల కింద నలిగి సంతోష్ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్కూల్‌కు వెళ్తూ వాగులో



● కొట్టుకుపోయిన ఉపాధ్యాయురాలు

**టి మీడియా , ఆగస్టు 11 , అమరావతి బ్యూరో :** పాఠశాలక వెళ్తూ వాగు దాటే క్రమంలో వరద ఉధృతికి ఓ టీచర్ కొట్టుకుపోయింది. ఈ సంఘటన ఏపీలోని కర్లపాద గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎం.మణి కర్లపాద ప్రభుత్వ ప్రాథమిక పాఠాశాలలో టీచర్‌గా పని చేస్తున్నారు. ఎప్పటిలాగే సోమవారం పాఠశాలకు వెళ్తుండగా వాగు దాటే క్రమంలో వరద ప్రవాహానికి కొంతదూరం కొట్టుకుపోయారు. కొంతదూరం వెళ్లాక ఓ చెట్టు కొమ్మను పట్టుకొని రక్షించమని కేకలు వేయడంతో గమనించిన స్థానికులు వెంటనే ఆమెను కాపాడి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా వాగుపై బ్రిడ్జిని నిర్మించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.




# 31వ తేదీ లోపే కొత్త పెన్షన్ల దరఖాస్తులు

● మాట మార్చిన తెలంగాణ సర్కార్

**టి మీడియా , ఆగస్టు 11 , హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో సామాజిక పింఛన్ల దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఇటీవల ప్రకటించిన ప్రభుత్వం, తాజాగా తన నిర్ణయాన్ని మార్చుకుంటూ నూతన నిబంధనలు విధించింది. కొత్త పింఛన్ల కోసం అప్లై చేసుకునే లబ్ధిదారులు ఈ నెల 31వ తేదీ లోపే తమ దరఖాస్తులను సమర్పించాలని స్పష్టం చేసింది. దరఖాస్తుల స్వీకరణకు తుది గడువును ఖరారు చేయడంతో గతంలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని భావించిన అర్హులైన నిరుపేదలు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు. ఈ హఠాత్తు నిర్ణయంతో గ్రామ పంచాయతీలు, మీసేవా కేంద్రాల వద్ద దరఖాస్తుదారుల రద్దీ పెరిగే అవకాశం కనిపిస్తోంది




**తొలిదశలో ప్రాధాన్యతా వర్గాలకే మంజూరు**

గడువు ముగిసిన అనంతరం అందరి దరఖాస్తులను పరిశీలించకుండా ప్రభుత్వం విడతల వారీగా పింఛన్లు మంజూరు చేయాలని ప్రణాళిక రూపొందించింది. తొలి విడతలో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులతో పాటు ఫైలేరియా, తలసీమియా, సికిల్ సెల్ వంటి తీవ్ర వ్యాధులతో బాధపడుతున్న బాధితుల అప్లికేషన్లను మాత్రమే పరిగణనలోకి తీసుకోనున్నారు. అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన ముగిసి, వీరికి అర్హత ఆధారంగా పింఛన్లను మంజూరు చేసిన తదుపరి దశలోనే మిగిలిన వర్గాలకు మరియు నూతన దరఖాస్తులకు మళ్లీ అవకాశం కల్పిస్తారని విశ్వసనీయ సమాచారం.

# డంపింగ్ యార్డునిర్వహణ పై కమిషనర్ సీరియస్

● ఇన్‌చార్జికి షోకాజ్ నోటీసు

**టి మీడియా , ఆగస్టు 11 , ఖమ్మం :** నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రత్యేక దృష్టి సారించారు.డంపింగ్ యార్డుపై కమిషనర్ సీరియస్.. ఇన్‌చార్జికి షోకాజ్ నోటీసు!దిశ, ఖమ్మం కార్పొరేషన్: ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రత్యేక దృష్టి సారించారు. డంపింగ్ యార్డులో చెత్త డంపింగ్ చేసేందుకు దారి లేదంటూ ఇటీవల 120 మంది డ్రైవర్లు వాహనాలను నిలిపివేసి నిరసన వ్యక్తం చేయడంతో నగరంలో చెత్త తరలింపు నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో పరిస్థితులపై కమిషనర్ సీరియస్‌గా స్పందించారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. డంపింగ్ యార్డు నిర్వహణ, పరిశుభ్రత, పర్యవేక్షణలో లోపాలపై సంబంధిత ఇన్‌చార్జికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. విధులను సక్రమంగా నిర్వహించని శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు ఇతర విభాగాల బాధ్యతలను అప్పగించారు.మున్సిపల్ వాహనాల వినియోగం, స్వీపింగ్, డంపింగ్ యార్డు నిర్వహణ, ఫాగింగ్, డ్రైన్ల శుభ్రత తదితర అంశాలపై సమీక్షించారు. మున్సిపల్ వాహనాలపై విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ల నియామకం, విధుల కేటాయింపును



పరిశీలించి, అవసరమైన చోట నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డు, ప్రవేశ ద్వారం వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ, భద్రతను పటిష్టం చేయాలని సూచించారు. డంపింగ్ యార్డులోని అంతర్గత రహదారుల పరిస్థితిని పరిశీలించి, మరమ్మతులు, అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేసి ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలని ఆదేశించారు. స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లతో సహా అన్ని పారిశుధ్య వాహనాలను నిబంధనల ప్రకారం టెండర్/కాంట్రాక్ట్ విధానంలోకి తీసుకురావాలని సూచించారు. పనిచేయని ఫాగింగ్ యంత్రాలను వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావడంతో పాటు, అవసరాన్ని బట్టి కొత్తగా 10 ఫాగింగ్ యంత్రాల కొనుగోలుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగరంలోని అన్ని డ్రైన్లలో పేరుకుపోయిన చెత్త, మురుగును తొలగించేందుకు 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య గ్యాంగులను ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. డంపింగ్ యార్డు బాధ్యతలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. అహ్మద్ పాషాకు, యానిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమ బాధ్యతలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి. శంకర్‌కు, కంపోస్ట్ షెడ్ బాధ్యతలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె. మల్లయ్యకు కేటాయిస్తూ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

# ప్రతి భూమికి భూధార్ కార్డులు

● జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

**టి మీడియా , ఆగస్టు 11 ,సత్తుపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే ద్వారా రైతుల భూములపై ఉన్న వివాదాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, రికార్డులలోని లోపాలను ఎవరికి అన్యాయం జరగకుండా పారదర్శకంగా భూసమస్యలు పరిష్కారం కావలనేది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గం లో మంగళవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గంగారం గ్రామంలో పంట పొలాలలో గట్టు వెంబటి నడుచుకుంటూ వెళ్లి రైతుల సమక్షంలో నిర్వహిస్తున్న రీ సర్వే ను పరిశీలించారు. బేతుపల్లి, అనంతరం నారాయణపురం గ్రామాల్లో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియ పరిశీలించి రైతులతో కలెక్టర్ నేరుగా ముచ్చటించి సర్వే పై వారి అభిప్రాయాలను తెలుసుకొని రైతుల సందేహలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని గంగారం, బేతుపల్లి నారాయణపురం, రామగోవిందపురం, యం.వి. పాలెం, రామనగర్, పాకాలగూడెం గ్రామాలలో సూమరు 12 వేల ఎకరాలకు భూ సర్వే కొనసాగుతుందని, 10టీమ్ లలో ఇప్పటి వరకు 4 వేల ఎకరాల రైతుల భూములను రీ సర్వే పూర్తి చేశామని



కలెక్టర్ వివరించారు.ప్రతి మనిషికి అధార్ లాగా అధునిక యాంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం తో చేసున్న భూ సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డు ఉంటుందని తెలిపారు. అన్ని లోపాలను రీ సర్వే ద్వారా సరిచేస్తామని అన్నారు.గ్రామంలోనీ ప్రతి రైతుకు 48 గంటల ముందుగానే నోటీసులు జారీ చేసి, రైతుల సమక్షంలోనే వారి పొలాలను కొలుస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపిస్తారని, పక్కనే ఉన్న రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. భూ సర్వే కు నోటీసు ఇచ్చిన రైతులు వారి కుటుంబంలో భూ హక్కదారులు, పట్టా పాస్ బుక్ లో భూమి ఉన్న వారు అందరూ తప్పకుండా స్వయంగా సర్వేకు వచ్చి పూర్తి వివరాలు తెలియజేసి, సహకరించాలని కలెక్టర్ కోరారు. సర్వే పూర్తయ్యాక ఎంత విస్తీర్ణం నమోదైందో రైతులకు అక్కడికక్కడే తెలియ జేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట సత్తుపల్లి తహసీల్దారు సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ లు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# ఉచిత కోచింగ్ అందించాలని చైర్ పర్సన్ కి విజ్ఞప్తి

**టీ మీడియా, ఆగస్టు 11, రామకృష్ణాపూర్:** ఇటీవల పోలీస్ శాఖలో ఉద్యోగాల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో, పట్టణంలోని నిరుద్యోగ యువతకు ఉచిత పోలీస్ కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజా జాగృతి సమితి అధ్యక్షుడు రాజలింగు మోతె మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణికి మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో రిప్రజెంటేషన్ అందజేశారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అభ్యర్థులు ప్రైవేట్ కోచింగ్ ఫీజులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల మున్సిపాలిటీ సామాజిక బాధ్యతగా భావించి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రాత పరీక్షలతో పాటు ఫిజికల్ ట్రైనింగ్, స్టడీ మెటీరియల్, మాక్ టెస్టులు




తదితర సౌకర్యాలను ఉచితంగా అందించాలని కోరారు.పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ వచ్చిన ఈ సమయంలోనే ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా మున్సిపాలిటీ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వేల్పుల వెంకటస్వామి, రామిళ్ళ మల్లేష్,ఎట్టం లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వైన్ షాపులపై 'సిండికేట్' నీడ..?

● మళ్లీ రంగంలోకి 'మద్యం డాన్'..?

● ఆయన కనుసన్నల్లోనే మద్యం దందా

**టీ మీడియా,ఆగస్ట్11,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని మద్యం వ్యాపారాన్ని తన గుప్పిట్లో పెట్టుకునేందుకు ఓ వ్యక్తి తెరవెనుక చక్రం తిప్పుతున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గతంలో మద్యం వ్యాపారంపై ప్రభావం చూపినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న సదరు 'మద్యం డాన్' మళ్లీ రంగంలోకి దిగాడా..?షాపులు వేర్వేరు యాజమాన్యాల పేర్లతో ఉన్నప్పటికీ వ్యాపార నిర్ణయాలు,ధరల వ్యవహారంపై ఒకే వ్యక్తి లేదా ఒకే వర్గం ప్రభావం చూపుతోందా..?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అసలు సిండికేట్‌ను నడిపిస్తున్నదెవరు..?తెరవెనుక చక్రం తిప్పుతున్న 'మద్యం డాన్' ఎవరు..? అధికార వ్యవస్థలో అతనికి అండగా నిలుస్తున్నవారెవరైనా ఉన్నారా..? అనే అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు.సింగరేణిలో వినిపిస్తున్న 'సిండికేట్' ఆరోపణల వెనుక అసలు కథేంటి..? 'మద్యం డాన్'గా ప్రచారం జరుగుతున్న వ్యక్తి పాత్ర నిజంగానే ఉందా..? లేక ఇవన్నీ ఆరోపణలకే పరిమితమా..? అధికారుల నిష్పక్షపాత విచారణతోనే ఈ ప్రశ్నలకు సమాధానం లభించనుంది.

**గతంలో దాడులతో దడ..**

సింగరేణి మండలంలో గతంలో ఓ మద్యం దుకాణంపై రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి అధికారులు నిర్వహించిన దాడులను స్థానికులు ఇప్పుడు మరోసారి గుర్తు చేసుకుంటున్నారు.అప్పట్లో ఉన్నతాధికారులు ఆకస్మికంగా రంగంలోకి దిగి మద్యం దుకాణంలో ఒక్క బాటిల్ కూడా మిగలకుండా మొత్తం మద్యం స్టాక్‌ను డీసీఎంలలో లోడ్ చేయించి,దుకాణాన్ని సీల్ చేసిన ఘటన అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా



మారిందని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.ఆ సమయంలో జరిగిన తనిఖీలు,అధికారుల చర్యలతో మద్యం వ్యాపార వర్గాల్లో ఒక్కసారిగా కలకలం రేగిందని స్థానికులు చెబుతున్నారు.దుకాణంలోని స్టాక్‌ను డీసీఎంలలో తరలించే వరకు ఉన్నతాధికారులు అక్కడే ఉండి చర్యలు చేపట్టిన విషయాన్ని ఇప్పటికీ పలువురు గుర్తుచేసుకుంటున్నారు.ప్రస్తుతం సింగరేణి మండలంలోని మద్యం దుకాణాల నిర్వహణపై మరోసారి 'సిండికేట్', ఎమ్మార్పీ ఉల్లంఘనల ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో "గతంలో జరిగినట్లే మళ్లీ రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు సింగరేణిలో ఆకస్మికంగా రంగంలోకి దిగుతారా..?మరోసారి మద్యం దుకాణాలపై భారీ స్థాయిలో తనిఖీలు జరగనున్నాయా..?"అనే చర్చ ప్రజల్లో నలుగుతోంది.అప్పుడు ఒక్క బాటిల్ కూడా వదలకుండా స్టాక్‌ను డీసీఎంలలో ఎక్కించి దుకాణాన్ని సీల్ చేసిన అధికారులు.. ఇప్పుడు వినిపిస్తున్న ఆరోపణలపై కూడా అదే స్థాయిలో స్పందిస్తారా..? లేక ఈసారి ఆరోపణలు చర్చలకే పరిమితమవుతాయా..?అనే ప్రశ్న స్థానికంగా ఆసక్తికరంగా మారింది.

